


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 12 జూన్ 2025 పేజీలు 8


కృష్ణమ్మ ఒడిలో..

# యోగా సవ్వడి





- చిరుజల్లుల నడుమ యోగాతో తడిసి ముద్దయిన నదీ తీరం
- వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు
- మెగా ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన యోగా ప్రియులు
- జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై వెల్లువెత్తిన ప్రశంసలు

వివరాలు 2లో



టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీలు

## బెజవాడ టీపీవోగా వసీం బేగ్

వివరాలు 2లో...

## పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో కార్మిక భద్రత అంతే ముఖ్యం



**విజయవాడబ్యూరో, జూన్ 11, మేజర్ న్యూస్ :** కార్మిక భద్రతా ప్రమాణాలను ముందుకు తీసుకెళ్లేందుకు, బీఐయస్ విజయవాడ శాఖ వారు "సామర్థ్యాభివృద్ధి కార్యక్రమం, గట్టి భద్రతా ఆడిట్ శిక్షణ" కార్యక్రమాన్ని బుధవారం విజయవాడలోని ఓ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక శాఖ కమిషనర్ ఎం. వి. శేషగిరి బాబు, బీఐయస్

మిగతా 2లో

ఇసుక తవ్వకాలుగాని, అక్రమ రవాణా

## ఎక్కడ జరగకూడదు

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని నదుల్లో వచ్చే అక్టోబర్ 15వ తేదీ వరకు ఎక్కడ కూడా ఇసుక తవ్వకాలుగాని, అక్రమంగా ఇసుక రవాణా గాని జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 7లో...

## జోరుగా సముద్రపు నత్త మాంసం స్మగ్లింగ్...



కృష్ణ వన్యప్రాణి సంరక్షణ చట్టాలు గాలికి వదిలేసిన అధికారులు

**నాగాయలంక మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం తీర ప్రాంతాల్లో సముద్రపు నత్త జాతికి చెందిన సిషెల్ (అల్చిప్పలు) స్మగ్లింగ్ ఆందోళన కలిగిస్తుంది. అటవీశాఖ అధికారులు సిబ్బంది ముడుపులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడంతో పర్యావరణ పరిరక్షణ కొరవడింది తగినంత మంది సిబ్బంది లేకపోవడం ఉన్న బీట్ ఉద్యోగులు జాడ లేక పోగా వారి అండతోనే తీర ప్రాంతాల దిగువన ఉన్నటువంటి నాచుగుంట ఇల సెట్ల దిబ్బ గొల్లలమొద స్వర్ల గొంది తదితర ప్రాంతాల్లో సీషల్ ( సముద్రపు నత్త ) అక్రమ రవాణా అటవీ శాఖ ఆధ్వర్యంలోని మడ అడవులను నరికివేతతో వాతావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బ తింటుంది మడ అడవుల్లో నత్త వేటకు కొంతమంది వ్యక్తులను అక్రమ అనుమతులు ఇస్తున్న అటవీశాఖ. ఉద్యోగులు మామూలు దండుకుని పత్తా లేకుండా పోవడంతో నాచుగుంట ఇలా చెట్ల దెబ్బ లాంటి గ్రామాల్లో ఆయా గ్రామాల్లో నడుమ కూడా తరచూ ఘర్షణలు తలెత్తుతున్నాయి. తీర ప్రాంత ప్రజలు చెబుతున్నారు. మిగతా 7లో...

అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు

## సూపర్ ఫైన్ బియ్యం

సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు 9,647 సంచుల సూపర్ ఫైన్ నాణ్యత గల బియ్యాన్ని సరఫరా చేశామని, విద్యార్థులు తప్పనిసరిగా పోషకాహారం 7

# కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 11, మేజర్ న్యూస్ :** బుధవారం తొలి జాము నుంచి చిరు జల్లుల సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులతో పాటు నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై 2000 మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు.

**కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు: న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్**

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు.

**విజయవాడ ప్రజలు చైతన్యవంతులు: ఎంపీ కేశినేని శివనాథ్**

విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో యోగా భాగం కావాలని ఎంపీ పిలుపునిచ్చారు.

**ఐక్యతకు, సమష్టి కృషికి ప్రతీక ప్రపంచ రికార్డు**

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**

ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర–2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు.

**యోగాంధ్రలో అగ్రస్థానంలో ఎన్‌టీఆర్ జిల్లా**

**జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ 1సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా**

యోగాంధ్రలో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని కృష్ణా తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న



ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీమ్ ఎన్‌టీఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, యోగా ఔత్సాహికులు ప్రతిఒక్కరికీ దక్కినట్లు తాను భావిస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో యోగాలో జిల్లాలో అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నా ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. కృష్ణమ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతల్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు. ఎస్డీఆర్‌ఎఫ్, ఈషా ఫౌండేషన్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరిచాయి.

---

### టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీలు

## బెజవాడ టీపీవోగా వసీం బేగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్‌లో బదిలీలు షురూ అయ్యాయి. నందిగామలో టీపీవోగా విధులు నిర్వహిస్తున్న వసీం బేగ్ విజయవాడ టీపీవోగా బదిలీ అయ్యారు. గతంలో వసీం బేగ్ విజయవాడ నగరపాలకసంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో పలు ప్రాంతాలలో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ఆయన పని చేసిన సందర్భాల్లో న్యూ ప్లాన్ ల మంజూరులో కాని భవన యజమానులతో వివాదాల్లేకుండా నడుచుకున్నారంటూ పనిచేసిన వ్యక్తి గా వసీం బేగ్ కు మంచి పేరు. అయితే ఇటీవల ఆయన నందిగామ ప్రమోషన్‌లో వెల్లడం తాజాగా తిరిగి బెజవాడ రావడం పట్ల నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే వసీం బేగ్ టీపీవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

---

# పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో కార్మిక భద్రత అంతే ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

విజయవాడ శాఖ కార్యాలయ డైరెక్టర్, హెడ్ ప్రేమ్ సజని పాట్నాల హాజరయ్యారు. రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, బీఐయస్ వారు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం వలన అధికారులకు పరిశ్రమల సురక్ష పద్దతుల తనిఖీ కొరకు వారు అనుసరిస్తున్న విధానాలపై మరింత అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే కొన్ని ప్రమాదాలు జరిగాయని, అందులోను సినర్జీ కంపెనీ లో భారిస్తాయిలో ప్రాణ నష్టం జరిగిందని, ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాలపై నివేదిక ఇవ్వాలని వసుధా మిశ్రా కమిటిని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో నియమించిన విషయాన్నీ గుర్తుచేసారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఎలా నివారించాలి అని ఆలోచిస్తున్న సమయంలో పలు అధికారుల చొరవతో అవసరమైన చర్యలన్నీ చేపట్టామని, ప్రమాద నివారణ కొరకు ఏర్పాటు చేయాల్సిన ప్రతి కార్యక్రమాన్ని వేగవంతంగా అధికారులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ఎంతముఖ్యమో కార్మికుల యొక్క ఆరోగ్యం, భద్రత, వారి నైపుణ్యాలను పెంచే భాద్యత కూడా అంతే ముఖ్యమన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీఐయస్ శాఖ వారికీ కృత్జ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందనన్నారు. కార్మిక శాఖ కమిషనర్ ఎం. వి. శేషగిరి బాబు మాట్లాడుతూ, బీఐయస్ రూపొందించిన విధానాలు, ఐయస్ 14489: 2018 ప్రకారం భద్రతా చర్యలు గురించి వివరించారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులుకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించినట్లయితే వారు ప్రమాదాల గురించి ఆలోచించకుండా ఉత్పాదకతను పెంపొందించే దిశగా పనిచేస్తారని తెలిపారు. పటిష్టమైన సురక్ష పద్దతులను అవలంబించడం వలన పరిశ్రమల యాజమాన్యానికి ఆస్తి



నష్టం, ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్త వహించవచ్చని పరిశ్రమల యాజమాన్యం కూడా సురక్షిత పద్ధతులను అమలు చేసే విధానాలలో ఎలాంటి అశ్రద్ధ వహించాకుడదని అన్నారు. అధికారులు పరిశ్రమలలో ఎలాంటి సురక్షా పద్ధతులను అవలంబిస్తున్నారు, ఏయే ప్రదేశాలలో అమలుచేస్తున్నారు వంటి అంశాలపై ఖచ్చితమైన తనిఖీ నిర్వహించాలని సూచించారు. అటు పరిశ్రమలు, కార్మికులు ఇటు అధికారులు అందరూ సమన్వయం తో సురక్షిత విధానాలను అవలంబించడం ద్వార ప్రమాదాలను నివారించి ఉత్పాదకతను పెంపొందించవచ్చు అని తెలిపారు. విజయవాడ శాఖ కార్యాలయ డైరెక్టర్, హెడ్ ప్రేమ్ సజని పాట్నాల, కార్మిక భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిపుణురాలు భావనా కస్తూరియా వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) ఎంపిక, ప్రమాదకరమైన పని వాతావరణాన్ని నివారించేందుకు భద్రతా పరికరాల ప్రమాణాలు పెంచవలసిన రంగులు, గుర్తులు, ప్రమాద నివారణ ట్యాగ్ల గురించి సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర ఐయస్ 14489:2018 ప్రకారం భద్రతా ఆడిట్ నిర్వహణపై సమగ్ర శిక్షణను అందించారు. బీఐయస్ దక్షిణ ప్రాంతం మాజీ ఉప డైరెక్టర్ జనరల్ యు.ఎస్.పి. యాదవ్, ఆడిట్ విధానాలు, ప్రమాణలను మెరుగుపరిచే దిశలో వివరణాత్మకంగా మాట్లాడారు. సుమారు 45 మంది ప్రముఖ ప్రతినిధులు, పరిశ్రమల ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులు, బీఐయస్ అధికార ప్రతినిధులు కార్మిక భద్రతను ప్రోత్సహించే భారతీయ ప్రమాణాలు గురించి విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో భాగంగా కర్మాగార శాఖ వారు ఏపీసీఎఫ్ యస్ యస్ వారి సహకారంతో రూపొందించిన "factories" యాప్ ను రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ యాప్ మొదటి దశలో బాగంగా థర్డ్ పార్టీ సేవలను అనగా తనిఖీ, పరికరాల పర్యవేక్షణ వంటి సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు కర్మాగార శాఖ డైరెక్టర్ యస్.ఉషశ్రీ తెలిపారు.

# చీరలపై తొలిసారిగా 40% తగ్గింపును ప్రకటించిన తనైరా

**ఆర్థిక సంవత్సరం 2025లో దాని 30% వృద్ధి రేటును కొనసాగిస్తూ ఇది రూపొందించబడింది**

**సాటిలేని విలువతో విస్తృత శ్రేణి ఎత్నిక్ వేర్ ఉత్పత్తులను అన్వేషించండి**





**విజయవాడ, జూన్ 11, మేజర్ న్యూస్ :** టాటా ఉత్పత్తి అయిన తనైరా, ఆర్థిక సంవత్సరం 2025లో 30% వృద్ధిని నమోదు చేసింది. బలమైన వివాహ షాపింగ్ సెంటిమెంట్ ద్వారా ఆర్థిక సంవత్సరం 2026కి అద్భుతమైన ప్రారంభాన్ని పొందింది. ఇది దాని వృద్ధి ధోరణిని కొనసాగిస్తోంది. ఈ వృద్ధి పథాన్ని కొనసాగిస్తూ, బ్రాండ్ తమ మొట్టమొదటి దేశవ్యాప్త అమ్మకాలను ప్రారంభించింది. స్వచ్ఛమైన, సహజమైన వస్త్రాలతో తయారు చేయబడిన చీరలు, రెడీ-టు-వేర్ ఎంసెంబుల్స్, అస్టిచ్డ్ కుర్తా సెట్లు, పండుగ లెహంగాలు వంటి విభాగాలలోని విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 40% వరకు తగ్గింపును అందిస్తోంది. దేశవ్యాప్తంగా 41 నగరాల్లో 80 స్టోర్ ల బలమైన నెట్వర్క్, గో-టు ఎత్నిక్ వేర్ గమ్యస్థానంగా తన స్థానాన్ని తనైరా మరింత బలోపేతం చేసుకుంటోంది. పండుగ సీజన్ ప్రారంభం కానున్న వేళ, అంటే చాలా ముందుగానే, ఈ సేల్ సీజన్ ప్రారంభాన్ని ప్రకటించడంతో, తనైరా అందించే విలక్షణమైన డిజైన్ వైవిధ్యం ద్వారా ప్రత్యేకంగా ఉన్న స్వచ్ఛమైన, ప్రామాణికమైన ఉత్పత్తుల శ్రేణిని సొంతం చేసుకునే అవకాశాన్ని వినియోగదారులకు అందించబడుతోంది. ఈ సందర్భంగా చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ సోంప్రభ కుమార్ సింగ్ మాట్లాడుతూ, "మేము ఇంత విస్తృత శ్రేణిలో పలు ఉత్పత్తులపై 40% వరకు తగ్గింపును మొట్టమొదటిసారిగా అందిస్తున్నాము. ఈ ఆఫర్ తనైరా యొక్క గొప్పతనాన్ని, స్వచ్ఛతను సొంతం చేసుకోవటంలో పొందే అదనపు ప్రయోజనం మాత్రమే. ప్రామాణికంగా రూపొందించిన చేనేత ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణి, ప్రతి పీస్‌లో కనిపించే స్వచ్ఛత, నాణ్యత యొక్క మా వాగ్దానంతో, ఈ అనుభవాన్ని మా వివేకవంతమైన వినియోగదారులకు నిజంగా ప్రత్యేకంగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము..." అని అన్నారు. బనారసీలు, కంజీవరంలు, జమ్దానీలు నుండి తస్సార్ వరకు, బ్రాండ్ యొక్క కలెక్షన్ లు భారతదేశపు నేత వారసత్వాలను సంరక్షించే కళాకారులకు ఒక నివాళి. ప్రతి తనైరా స్టోర్ చీర ప్రియులకు స్వర్గధామంగా నిలిచేలా రూపొందించబడింది. వెడ్డింగ్ జోన్స్, పండుగ కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన వస్త్రాలతో ఏర్పాటు చేసిన ప్రాంగణాలు, రోజువారీ ధారణకోసం రూపొందించిన వస్త్రాలు... అన్నీ ఒకే చోట లభిస్తాయి. కస్టమర్లు ఇక్కడ ప్యూర్ సిల్క్, కాటన్ ఇకత్, కోట డోరియా, చందేరిస్, మహేశ్వరిస్, సౌత్ సిల్క్, సంబల్పురి, వీగన్ కలెక్షన్స్ వంటి ఇతర నేత క్లస్టర్ల యొక్క అద్భుతమైన వస్త్ర అవకాశాలను ఎంచుకునే అవకాశం ఉంది. నాణ్యతకు కట్టుబడి, తనైరా సగర్వంగా స్వచ్ఛమైన జరీ కంజీవరంలకు సర్టిఫికేషన్ ను నిజమైన పనితనంకు గుర్తుగా అందిస్తోంది. ప్రతి వస్త్రమూ భారతదేశ గొప్ప వస్త్ర వారసత్వాన్ని వేడుక జరుపుకుంటుందని నిర్ధారిస్తుంది. విజయవాడలోని లబ్బీపేటలోని తనైరా షోరూమ్లో కస్టమర్లు ఈ ఆఫర్ను పొందవచ్చు

# కోడూరు రోడ్‌లో ఘోర ప్రమాదం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందినది. సేకరించిన వివరాలు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నాగాయలంక మండలం పర చివర పంచాయతీ పరిధిలోని గణిపేశ్వరం శివారు బిల్లీ గ్రహం నగర్ కి చెందిన చాట్రగడ్డ సువార్త (42) గా గుర్తించారు. బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ వెనక టయరు కిందపడి అక్కడికి అక్కడే మృతి చెందినది మృతురాలు కూలి పనుల నిమిత్తం గత కొంతకాలంగా అవనిగడ్డ మూడవ వార్డులో నివాసం ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరు ణంలో కూలి డబ్బులు రావాల్సి కొత్తపేట వెళు తుండగా లక్ష్మీ టాకీస్ సమీ పంలో ద్విచక్ర వాహనం వీరి వాహనానికి అడ్డు రావడంతో సువార్త కింద పడిపోగా ఎదురుగా వస్తున్న టిప్పర్ వెనుక చక్రాలు సువార్త మీదుగా వెళ్ళ డంతో అక్కడికి అక్కడే మృతి చెందినది. మృతి చెందిన సువార్తకు భర్త ఇద్ద రు పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# కొప్పాకుల కోటేశ్వరరావుకు పలువురి నివాళులు



**నందిగామ, జూన్ 11, మేజర్ న్యూస్:** పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాకుల(ఏ వన్) శ్రీనివాసరావు తండ్రి టిడిపి మాజీ వార్డు నెంబర్ కొప్పాకుల కోటేశ్వరావు మంగళవారం రాత్రి అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. బుధవారం నాడు కోటేశ్వరావు అంతిమయాత్ర,అంత్యక్రియలు వారి స్వగ్రామం వేల్పూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు, అధికారులు కోటేశ్వరావు కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఫోన్ లో పరామర్శించారు.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులుఎత్తివేయాలి



**నందిగామ, జూన్ 11, మేజర్ న్యూస్:** రెవిన్యూ డివిజన్ పరిధిలో కొంతమంది జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఆకుల వెంకట నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో వచ్చి నందిగామ ఆర్డీవో కే బాలకృష్ణను కలిసి జర్నలిస్టు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ నందిగామలో కొంతమంది విలేకరులపై ప్రభుత్వం వదిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నందిగామలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వంలో తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టు రక్షణ కొరకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కమిటీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీ. బీజేఏలకు ప్రాతినిధ్యం కల్పించిందని తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు హోమ్ మంత్రి శాఖ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ జిల్లా పోలీసు అధికారులతో కూడిన కమిటీలు నామమాత్రంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. మీడియా అకాడమీ బలపితం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేట సమాచార శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టు జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అవార్డులను కొన్ని సంవత్సరాలకు ఇవ్వడం లేదని తక్షణమే జర్నలిస్టులు అవార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జర్నలిస్టులకు కార్మిక బీమా సదుపాయం గుర్తింపు చేయాలని ఆరోగ్య భీమా సదుపాయం కూడా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు వయ్షెభారం నిండిన తర్వాత వారి యొక్క స్థితిగతులను అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రాల్లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. ది న్యూ ఇండియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పటాన్ మీరా హుస్సేన్ ఖాన్ జర్నలిస్టుల ఆందోళనకు సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు బిశ్రీనివాసరావుబి,మీడియా ప్రతినిధులు అనిల్, సురేష్,ఖుద్దు,చందు, రాజు, సాంబప, నరసింహ, మీరా, సీత రామ్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారావు భౌతికకాయానికి యువనాయకులు గద్దె క్రాంతి కుమార్ ఘన నివాళి





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10:00 గంటలకు ముని టవర్ వెనక వైపు రోడ్లో కీ.శే. బెల్లంకొండ కృష్ణారావు హఠాత్ మరణం మమ్మల్ని అందరినీ దిగ్భాంతి గురిచేసింది. నందమూరి తారక రామారావు వారిధి ఆటో స్టాండ్ టీఎన్టీయుసీ ఆటో కార్మికుడుగా బెల్లంకొండ కృష్ణారావు గత 15 సంవత్సరాలుగా యూనియన్ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. శాసనసభ్యులు గద్దె రామమోహన్ తనయుడు యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ చేతుల మీదగా రూ.5,000ల ఆర్థిక సాయం అందజేశారు. 17వ డివిజన్ టీడీపీ యువ నాయకుడు ముని కృష్ణ చేతుల మీదుగా రూ.5,000ల దహన సంస్కారాల కొరకు అందజేశారు. నియోజకవర్గం టీఎన్టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్ చేతుల మీదుగా రూ.5,000ల నందమూరి తారక రామారావు ఆటో స్టాండ్ వారిధి కార్మికులు తరపున అందజేశారు. 17వ డివిజన్ టీడీపీ పోలింగ్ బూతుల యూనిట్ ఇన్చార్జి ముని పోలిపల్లి డివిజన్ కార్యనిర్వాహణ కార్యదర్శి వేల్పుల శౌరి, డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు, 17వ డివిజన్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు మల్లెల కుమారి విచ్చేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతకొట్ట స్టాలినబాబు(బాబురావు), బోని తమ్మినాయుడు, కందుబోతు వెంకన్న, డివిజన్ ఐటీడీపీ అధ్యక్షులు అరవపల్లి విశ్వనాథ్, నందమూరి తారకరామారావు ఆటో స్టాండ్ వారధి ఆటో స్టాండ్ మామిళ్ళ దాసు, వేముల శ్రీను, రాయవరపు కళ్యాణ్, కాంద్రకొండ గణేష్, తురక సుబ్బారావు, పురిమెట్ల దుర్గారావు, మగదాల రవి, షేక్ జానీ భాష, వడ్డే గోపాలం, వేముల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ చిరువోలులంకలో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రూ.18 కోట్ల 69 లక్షల 70వేలతో చేసిన విస్తృత అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంకలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.64 లక్షలతో 1,070 మీటర్ల మేర నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా నూతనంగా నిర్మించిన పదిహేను సీసీ రోడ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కృష్ణానదికి భారీ వరదలు సంభవించిన సమయంలో తమ గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం నూరు శాతం సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు గ్రామస్థులు ధన్యవాదములు తెలిపి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా కార్యదర్శి గాజుల శంకరరావు, జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీడీఓ మరియాదేవి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, పంచాయతీ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏపీఓ రవికుమార్, కూటమి నాయకులు గుడివాక శివరావు, అన్నపరెడ్డి వెంకటస్వామి, బాదర్ల లోలాక్షు నాయుడు, కూరాకుల శివప్రసాద్, టీడీపీ గ్రామ అధ్యక్షులు బచ్చు రాఘవయ్య, జనసేన గ్రామ అధ్యక్షులు బచ్చు మురళీకృష్ణ, పీతా వెంకటేశ్వరరావు, గోసాల బాలకోటీ, కొక్కిలిగడ్డ మోహనరావు, పీతా సాయిబాబు, కమ్మిలి సాయి భార్గవ, కమ్మిలి వేణుగోపాలరావు, వడుగు ధన సుందరరావు, కొక్కిలిగడ్డ సీతా రామాంజనేయులు, సనకా బుల్లియ్య, గుడివాక రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించింది



**చందర్లపాడు, జూన్ 11, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బుధవారం నాడు చందర్లపాడు పట్టణంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టాం అన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారు” అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గోకులం షెడ్‌ను ప్రారంభించారు.

## మంచి ప్రభుత్వం పది కాలాల పాటు కొనసాగాలి




**విజయవాడ రూరల్, జూన్ 11, మేజర్ న్యూస్ :** అరాచక పాలకులను గద్దె దించుతూ చంద్రబాబు నాయుడు పాలన కోసం కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని అందించిన ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ పాలనకు సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా దృక్పథంతో బుధవారం విజయవాడకు చెందిన షేక్ ముంతాజ్ అనే వికలాంగ, కటిక పేదరికాన్ని అనుభవిస్తున్న యువతికి మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ఫారూఖ్ షిబ్లి వీల్ చైర్ ను అందిస్తూ 5వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి షా బుఖారి బాబా దర్గా పీఠాధిపతి అల్తాఫ్ రజా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జాకీర్, ఎంహెచ్పీఎస్ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ అబ్దుల్ గఫూర్, మహిళా విభాగం రాష్ట్ర సభ్యురాలు అయేషా, విజయవాడ సభ్యురాలు అఫ్రోజ్,రఫియా సుల్తానా పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల జూన్ 11 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని మర్రివాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 23.6 లక్షలు, జిల్లా సేనరేజ్ నిధులు 2.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా సీనరేజ్ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో పలు సిసి రోడ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. త్వరలో మరిన్ని నిధుల మంజూరుతో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం పక్కా డ్రైన్ల నిర్మాణానికి కూడా నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు గ్రామ సర్పంచ్ వంపుగడపల ఫ్రాన్సిస్, ఎండిఓ వీర్ల సీతారామారావు, పంచాయతీరాజ్ డిఇఇ సురేష్, ఏఈఈ పృథ్వీరాజ్, పార్టీ నాయకులు యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, జక్కా శ్రీనివాసరావు, నాదెళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**ఘనంగా గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార అభినందన సభ**

**నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము, కూటమినేతలు**

**బాధ్యతతో రైతాంగ శ్రేయస్సుకు కృషిచేస్తానన్న చైర్మన్ పొట్లూరి రవి కుమార్**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో తామంతా కలిసికట్టుగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు మంచి చేయాలనుకునే ప్రతి ఒక్కరికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ప్రాంగణంలో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ముందుగా చైర్మన్ పొట్లూరి రవికుమార్, వైస్ ఛైర్మన్ కూనపురెడ్డి కళ్యాణకృష్ణ, ఇతర సభ్యులచే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పదవీ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల మంచి కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని, పదవుల్లో ఉన్నవారు మాత్రమే కాకుండా, కూటమిలోని ప్రతి ఒక్కరు ప్రజలకు మంచి చేయడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పనిచేసేవారికే పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రాంతాలవారీగా అందరినీ కలుపుకొని ఏకభిప్రాయంతోనే పార్టీ కమిటీలు వేస్తున్నామన్నారు. పని లేని వారు చెప్పే సొల్లు కబుర్లను ఎవరు నమ్మవద్దని ఎమ్మెల్యే రాము అన్నారు. పదవుల్లో ఉన్నవారు అధికారం కంటే మాటలు ఎక్కువ పడాల్సి వస్తుందని వాటిని దాటుకొని అందరిని సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారంలో ముందుకు సాగాలని, మంచి చేయాలనుకునే ప్రతి ఒక్కరికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. సమస్యల తీవ్రతను బట్టి రైతాంగ సమస్యలను పరిష్కరించేలా మార్కెట్ కమిటీలు ముందుకు సాగాలని, కూటమి ప్రభుత్వం ఇలాగే సాగుతూ మరో 20 ఏళ్లు కచ్చితంగా అధికారంలో ఉంటుందని ఎమ్మెల్యే రాము అన్నారు. నూతనంగా గుడ్లవల్లేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన పొట్లూరి రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే రాము, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే రాము నాయకత్వం లో రైతాంగ శ్రేయస్సుకు కృషి చేస్తానని పొట్లూరి రవి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము,చైర్మన్ రవి కుమార్, వైస్ ఛైర్మన్ కూనపరెడ్డి కళ్యాణ్ కృష్ణ, డైరెక్టర్లు చందన వెంకటరాజు, గడ్డం బాలకుమారి, గాజుల నాగ పల్లవి,గోపు వెంకటలక్ష్మి,జఫ్రుల్లా ఖాన్ పటాన్, కల్వకుంట వెంకటేశ్వరరావు,కొల్లూరి రాణి, కొప్పుల దుర్గా వెంకటేశ్వరరావు, పి.అచ్యుతాంబ, తూము పద్మజ, అనగాని లీలా అనిల్ కుమార్, కంతేటి వెంకట సుబ్బారావు, టి.నాగలక్ష్మి లను కూటమి నాయకులు, మండల ప్రజలు, శాలువాలు, పుష్ప గుచ్ఛాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, సాయన పుష్పావతి, వల్లభనేని వెంకటరావు,వల్లభనేని బాబురావు, జంగం మోహన రావు,కౌతవరం బాబురావు, జనసేన నాయకులు పేర్ని జగన్, తోట చిన్నారి, సంబంధిత శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, మండల ప్రజలు, రైతులు, అభిమానులు పాల్గొని ఆశీర్వచనాలు, శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్ వాడి పిలుస్తోంది కార్యక్రమాల నిర్వహణ



**పమిడిముక్కల జూన్ 11 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నారాయణపురం, ముళ్ళపూడి గ్రామాలలో బుధవారం అంగన్ వాడి పిలుస్తోంది రా.. కార్యక్రమాలను నిర్వహించారు. నారాయణపురంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సలీమున్నీసా పాల్గొని చిన్న పిల్లల తల్లులకు పలు సూచనలు చేశారు. పిల్లలను తప్పనిసరిగా అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలని, ఈ కేంద్రంలో విద్యార్థులకు వినోద విజ్ఞాన కార్యక్రమాలతో పాటు విద్యకు సంబంధించి కూడా పీపీ 1,పీపీ 2 సిలబస్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలను నేర్పుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సిబ్బంది పి. వీరలక్ష్మి, పి. గంగాభవాని పలువురు తల్లులు పాల్గొన్నారు. అలాగే ముళ్ళపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి.ఉష పాల్గొని తల్లులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్త జి.ప్రేమలత, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యాలు : ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు జూన్ 11 మేజర్ న్యూస్ :** గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక నిధులు కేటాయించి రోడ్లను అభివృద్ధి పరుస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో 50.70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 13 సీసీ రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలోనే ఒకే గ్రామంలో 50 లక్షల పైగా నిధులు వెచ్చించి రోడ్లను నిర్మించడం చారిత్రాత్మక విషయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, అభివృద్ధిలో భాగంగానే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని, ఇంకా మిగిలిన రోడ్లను కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పంచాయతీరాజ్ డిఇఇ సురేష్, జెఇ రామారావు, పార్టీ నాయకులు కాకాని సుధారాణి, కాండ్రు యేసురత్నం, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పామర్రు టౌన్ గాంధీనగర్‌లో..** పామర్రు టౌన్ గాంధీనగర్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ఏడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు రోడ్డు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు బావురపల్లి పద్మజ, బిఏఎం లాజరస్, ఆరుమళ్ళ అనితారెడ్డి, రామాంజనేయులు, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా ఏరువాక పౌర్ణమి






**విజయవాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ ప్రధానమైన మన ఎన్ టి ఆర్ జిల్లాలో తొలకరిలో తొలిగా మరీ ముఖ్యంగా దుక్కికి శ్రీకారం చుట్టే ఎంతో ముఖ్యమైన " ఏరువాక పౌర్ణమి" పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరుగారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ, పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు, కూరగాయలు, పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చినట్లైతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు రైతుకు కొంత లాభసాటిగా ఉంటుందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని, ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మ తల్లి ఆగ్రోఫామ్, జక్కంపూడి, అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూప్, రాయనపాడు సభ్యులకు కలెక్టరు చేతుల మీదుగా 80% రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ కాకి దేవమాత,జూపూడి గ్రామ సర్పంచ్, తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావుగారు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డ పాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారిణి, ఇబ్రహీంపట్నం, ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా ఏరువాక పౌర్ణమి

### భూమిపూజ చేసి విత్తనాలు చల్లిన రైతన్నలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమిని బుధవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడలో శాస్త్రోక్తంగా పండుగలా నిర్వహించారు. లక్ష్మీపురంకు చెందిన ప్రముఖ పురోహితులు సుద్దపల్లి సుందరరామయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పురోహితులు సుద్దపల్లి శ్రీనివాసరావు, రామసుందర సత్యగురునాథ చింతలమడలోని వ్యవసాయభూమిలో తోటి రైతులతో కలిసి భూమిపూజ చేశారు. ఎద్దులకు, నాగలికి పూజలు చేసి నాగలి దున్నారు. ట్రాక్టర్తో దుక్కులు దున్ని విత్తనాలు చల్లారు. ఖరీఫ్సాగు సజావుగా సాగి మంచి దిగుబడులు సాధించి రైతువల్లగా ఉండేలా ఆశీర్వదించాలని భూమితల్లికి పూజలుచేసి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కంచల గోకులం షెడ్డు ప్రారంభోత్సవం



**నందిగామ, జూన్ 11, మేజర్ న్యూస్:** మండలంలోని కంచల గ్రామంలో నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆశీస్సులతో లబ్ధిదారుడు రామి రెడ్డి రామారావు గోకులం షెడ్ అంచనా విలువ రూ 2,32,000 అక్షరముల రెండు లక్షల ముప్పది రెండువేలతో కూడిన షెడ్డును నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు తంగరాల సౌమ్య నందిగామ నియోజకవర్గానికి అత్యధికంగా గోకులం షెడ్ల నిర్మాణం కొరకు తీసుకువచ్చిన సౌమ్యకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. అతి త్వరలో గోకులం షెడ్లకు డబ్బులు వస్తాయని సంబంధిత అధికారులతో మాట్లాడానని సౌమ్య చెప్పారని వీరాస్వామిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, పి. నాగకృష్ణ,జరపన శివరామకృష్ణ, మండదపు వెంకట్రావు, పి.వేణు,మల్లెల నరసింహారావు, రామిరెడ్డి వీరరాఘవయ్య, రామిరెడ్డి కొండ, శ్రీనివాసరావు,మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ముకూరి కృష్ణ పాల్గొన్నారు.

## ఏరువాకని ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట, జూన్ 11, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఏరువాక కార్యక్రమాన్ని జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. నితిన్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య)తో కలిసి తక్కెళ్లపాడు గ్రామంలో "ఏరువాక పౌర్ణమి" కార్యక్రమమును ప్రారంభించారు. తక్కెళ్లపాడు గ్రామంలో ఎస్ డబ్ల్యు పిసి షెడ్ను సందర్శించి షెడ్లో తయారైన వర్మి అమ్మకం జరిగింది. ఈ కార్యక్రమములో తక్కెళ్లపాడు గ్రామ సర్పంచ్ కె.శ్రీనివాస్ రావు ఎన్.ఆర్.జి.ఎస్., ఎ.పి.ఓ కె.రామకృష్ణ, తక్కెళ్ల పాడు పంచాయతీ కార్యదర్శి ఆర్. చంద్ర శేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి ఏటా జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ నాడు జరుపుకునే వేడుకనే ఏరువాక

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, జూన్ 11, మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చందర్లపాడు, నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్య క్రమంలో పాల్గొని దుక్కి దున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరు అం టే ఎద్దులను నాగలికి కట్టి దున్నడానికి సిద్ధం చేయడం అని అర్థం. ఈ రోజు రైతులు కాడెద్దులను కడిగి వాటి కొమ్ములకు రంగులు పూసి, మెడలో గజ్జెలు, గంటలతో అలంకరిస్తారు. ఎద్దుకు కట్టే కాడిని పూజించి, ఎద్దులకు భక్ష్యాలు తినిపిస్తారు. పొలాలకు వెళ్లి భూతల్లికి పూజలు చేసి దుక్కి దున్నడం ప్రారంభిస్తారు. తొలకరి జల్లుల ఆగమనంతో రైతులు ఆనందోత్సాహాల మధ్య వ్యవసాయ పనులు మొదలు పెడతారని తెలియజేశారు. ఏరువాక పౌర్ణమిలో ఎద్దుల బండిపై ప్రత్యేక ఆకర్షణగా తంగిరాల సౌమ్య నిలిచారు. కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్ అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## సంప్రదాయబద్ధంగా ఏరువాక పౌర్ణమి



**కంచికచర్ల జూన్ 11 మేజర్ న్యూస్ :** రైతులకు ఏరువాక సుప్రసిద్ధమైన పండుగ. ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకొనే పండుగ అందుకే దీన్ని ఏరువాక పున్నమి అని అంటారు. స్థానిక మండల కేంద్రంలోనూ మండలంలోని గ్రామాల్లోని రైతులు ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఎద్దు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లను శుభ్రపరచి పూలు, పసుపు, కుంకుమలతో పూజించి, వ్యవసాయ పనిముట్లను రంగురంగుల కాగితాలతో అలంకరించి ధూపదీప, నివేదన చేసి దుక్కి దున్నటం ప్రారంభించారు. ఏరు అంటే నాగలి అని, ఏరువాక అంటే దుక్కి ప్రారంభ దినమని నానుడి. ఈ పండుగ వర్ష రుతువు ఆరంభంలో వస్తుంది, వ్యవసాయానికి తగినంత వృష్టిని ప్రసాదించమని ఈరోజున రైతులు పూజలు నిర్వహిస్తారు. రైతులు తమ పొలాలను శుభ్రం చేసుకుని,దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏరువాక పండుగ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి పండుగ అరిసేపల్లి గ్రామంలో వైభవోపేతంగా నిర్వహించారు. వ్యవసాయానికి స్వాగతం పలుకుతూ మృగశిర కార్తె నాడు, ఘనంగా నిర్వహించే ఏరువాక పౌర్ణమి కార్యక్రమంతో వ్యవసాయ పనులకు రైతులు శ్రీకారం చుడతారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. బుధవారం అరిసేపల్లిలో ఆయన మాట్లా డుతూ తొలకరి చినుకులకు స్వాగతం పలుకుతూ, రైతులు ఆనందోత్సాహాల తో జరుపుకునే మృగశిర కార్తె రాకను ఆహ్వానిస్తూ, జరుపుకునే రైతుల పండగే 'ఏరువాక పౌర్ణమి' అని అన్నారు. మరో ముఖ్యఅతిథి కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ వర్షఋతువు ప్రారంభంలో వచ్చే ఏరువాక పౌర్ణమి నాడు రైతులు ఎద్దులను నాగలిని పూజించి దుక్కి దున్నడం ప్రారంభిస్తారని అన్నారు. ఆత్మీయ అతిథి జనసేన పార్టీ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కష్టించి పంట పండించే రైతు దేశానికి వెన్నెముక లాంటి వాడని అన్నారు. రైతు లేనిదే మానవ మను గడ లేదన్నారు. మట్టిని నమ్మి కష్టించి పనిచేసే రైతుల శ్రమను మనమంతా సమిష్టిగా గౌరవించాలన్నారు. మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) మాట్లాడుతూ రైతులు భూమి పట్ల, సమస్త ప్రకృతి పట్ల తమ భక్తిశ్రద్ధలు ఎల్లవేళలా చాటుతారన్నారు. తమకు వ్యవసాయంలో చేదో డు వాదోడుగా ఉండే ఎద్దులను శుభ్రంగా కడిగి వాటి కొమ్ములకు రంగులు పూసి రకరకాల గజ్జెలు, గంటలు పూసల దండలు, పువ్వులతో సర్వాంగ సుం



దరంగా ప్రతి సంవత్సరం ఏరువాక పౌర్ణమి నాడు అలంకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ గడ్డం రాజు, మండల పార్టీ అధ్య క్షులు కాగిత వెంకటేశ్వర రావు,క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కటకం మధు లు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ డి ఏ ఓ మనోహర్, న్యాచురల్ ఫార్మింగ్ డిపిఎం పార్థసారథి, డి డి ఆర్ సి జ్యోతి రమణి, ఏడిఏ మణిధర్, ఏ డి ఏ ఎఫ్ టి సి శ్రీనివాస్, మచిలీపట్నం ఏ డి ఏ రమాదేవి,, ఏవో డి ఆర్ సి పద్మజ, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ హారిక ల ఆధ్వర్యం లో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామపార్టీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివయ్య, గ్రామ కమిటీ సభ్యులు పామర్తి లక్ష్మణ, చిట్టిబొమ్మ వనరాజు, బసవయ్య, పాండురంగారావు, వ్యవసాయ శాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నాని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు జూన్ 11 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ లో రావూరి నాంచారయ్య (నాని) ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్, రామాంజనేయులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శివరామకృష్ణకు నివాళులర్పించిన చైతన్య



**పెదపారుపూడి జూన్ 11 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొర్నిపాడు గ్రామంలో చొక్కా శివరామకృష్ణ మృతి చెందగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య స్థానిక నాయకులతో కలిసి ఆయన భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి టీడీపీ నాయకుడు ఆర్థిక సాయం



**పెదపారుపూడి జూన్ 11 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తమ్మలంపాడు గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన జోగి సుమతి కుమారుడు జోగి శివ హర్ష కు చదువు అవసరాల నిమిత్తం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరిల సూచనల మేరకు దోసపాడు గ్రామ తెలుగు దేశం పార్టీ అద్యక్షులు సజ్జా శివయ్య 20 వేల రూపాయల ఆర్దిక సహాయం అందించారు. ఆర్దిక సహాయం అందించిన శివయ్యకు సుమతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మెన్‌ని అభినందించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని చైర్మన్ పొట్లూరి రవికుమార్ వైస్ చైర్మన్ కూనపురెడ్డి కళ్యాణకృష్ణ సభ్యులను అభినందించిన జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్ మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు నాయకులు మంత్రి పృద్వి, మైకేల్, కోన ఏడుకొండలు కూటమి నాయకులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు ప్రధాన ఎజెండా




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతే ప్రధాన ఎజెండా కృషి చేస్తుంది. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల స్థాపన ద్వారా మధ్య తరగతి కుటుంబాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధి సాధించారు. ఇక ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని ఆపరేషన్ సింధూర్ తో నిరూపించాడని మహిళల శక్తిని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్ఎల్ఓ 21వ చాప్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవాడ హోటల్ వివాంత లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫిక్కీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఫీక్కీ ఎఫ్ఎల్ఓ 21వ చాప్టర్ విజయవాడ ఛైర్మన్ గా నియమితులైన అమృత కుమార్ కి శుభాభినందనలు తెలిపారు. ఇప్పటికే 20 దేశాల్లో తన సేవలు అందిస్తున్న ఫీక్కీ విజయవాడలో 21వ ఛాప్టర్ ప్రారంభించటం చాలా సంతోషంగా వుందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ఏపీలో మహిళా సాధికారతకు పునాది వేశారని గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి వారిలో ఆత్మవిశ్వాసం నింపారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల సాధికారతే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ లో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళలకు అండగా నిలబడి విజయపథం వైపు నడిపిస్తున్నారని తెలిపారు. ఫిక్కీ 21వ చాప్టర్ విజయవాడలో ప్రారంభించటంతో స్థానిక మహిళలకు జాతీయ స్థాయిలో అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఫిక్కీ 21వ చాప్టర్ విజయవాడ మహిళ పారిశ్రామికవేత్తల్లో కొత్త మార్పులు తీసుకువస్తుందన్నారు. తను కూడా మహిళల ఆర్థికాభివృద్ధికి వికసిత్ పంచాయతీ అనే కార్యక్రమం ద్వారా గ్రామీణా మహిళలకు అవసరమైన శిక్షణ ఇప్పించి, వస్తు ఉత్పత్తికి కావాల్సిన పరికరాలు అందిస్తూ మార్కెటింగ్ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఫిక్కీ సభ్యులకు అండగా వుంటూ వారికి కావాల్సిన సహకారం అందిస్తానన్నారు. తనని ఆహ్వానించిన ఎఫ్ఎల్ఓ సభ్యురాలు పద్మ రాజ్‌గోపాల్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీక్కీ ఎఫ్ఎల్ఓ నేషనల్ ప్రెసిడెంట్ పూనమ్ శర్మ, మార్గదర్శి ఎమ్.డి శైలజ కిరణ్, రేష్మ సరితలతో పాటు ఫిక్కీ ఎఫ్ఎల్ఓ విజయవాడ ఛాప్టర్ సీనియర్ వైస్ చైర్మన్ సుప్రియ మలినేని, వైస్ చైర్మన్ రజనీ చిత్ర, సెక్రటరీ అట్లూరి సుమ బిందు, జాయింట్ సెక్రటరీ దీప్తి చలసాని, కోశాధికారి తులజ భవానీ దేవినేని, జాయింట్ ట్రెజరర్ అనీలా నార్ల లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు కష్టపడి పనిచేస్తా....గత పాలనలో నష్టపోయిన ప్రజల సమస్యలు పరిష్కరిస్తా

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**నందివాడ,మేజర్ న్యూస్:** కూటమి ఐదేళ్ల పాలనలో కష్టపడి పనిచేసి.... వైకాపా హయాంలో నష్టపోయిన ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలో కోటి 9 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లను ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా చౌటపల్లి గ్రామంలో రూ. 26 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆరు సి.సి రోడ్లకు.... దొండపాడు గ్రామంలో రూ. 53 లక్షలతో నిర్మితమైన 13 సిసి రోడ్లకు, లింగవరం గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మితమైన 8 సీసీ రోడ్లను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రారంభోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు గ్రామ గ్రామాన పూర్ణకుంభం, గజ మాలలు, మేళతాళాలతో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామాలలో ప్రజలు చూపిస్తున్న ఆత్మీయతకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియచేశారు. ప్రతి చోటా స్థానిక ప్రజలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము, వారితో మాట్లాడారు. ప్రారంభోత్సవాల అనంతరం ఆయ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో గుడివాడ రూరల్ మండలంలో 12 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలియచేశారు. గత ఎన్నికల్లో కూటమికి ప్రజలు ఇచ్చిన మద్దతు మరువలేనిదన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఐదేళ్లపాటు తాను కష్టపడి పనిచేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు నాలుగేళ్లలో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు తోడుగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే.... ప్రజల కోసం గుడివాడ ప్రజావేదిక కార్యాలయం ఎప్పుడూ అందుబాటులోనే ఉంటుందన్నారు. గత పాలనకు భిన్నంగా గుడివాడలో అధికారులు కూడా సమస్యల పై చక్కగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోకపోయిన గుడివాడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందని, గుడివాడలో పరిస్థితులను మార్చి ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. రోడ్ల ప్రారంభోత్సవాల కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, ఎండిఓ విష్ణు ప్రసాద్,మండల టిడిపి నాయకులు సుబ్బారావు, వంశీ, చీకటి శేషగిరి గొర్రె రంగ, ఇస్సాకు, మధిర సుబ్బారావు, కంచర్ల రవికుమార్, సురేష్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు.... చౌటపల్లి గ్రామ టిడిపి నాయకులు అట్లూరి రమణ ప్రసాద్, గుమ్మడి రాజేష్, వెలగలేటి వెంకటేశ్వరమ్మ, వెలగలేటి రమ్య, వర్రె నాగరాజు,వెలగలేటి వీరయ్య,అట్లూరు సత్యంబాబు, నెక్కలపూడి రామ్మోహన్ రావు, కనిమేర్ల శ్రీను.... దొండపాడు గ్రామ నాయకులు ముసునూరు రాజేంద్రప్రసాద్, పిన్నమనేని వీరబసవయ్య, లింగం శివరావు, కుటుంబరావు, గుడివాడ శీను, లింగవరం గ్రామ నాయకులు గాదిరెడ్డి చిరంజీవి రెడ్డి, గాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొప్పుల మార్క్ రాజు, మందపాటి గోపాల్ స్వామి పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# మట్టి అక్రమాల ఆరోపణలపై ఆధారాలు సమర్పిస్తే కఠిన చర్యలు



**గన్నవరం, జూన్ 11, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నూతన పరిశ్రమలను స్థాపించాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ఉదయం గన్నవరం మండల పరిధిలో పర్యటించారు. గన్నవరం మండలం, సావారగూడెం గ్రామంలో రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 96 లక్షల వ్యయంతో అల్లాపురం గ్రామం నుండి పాలిటెక్నిక్ కాలేజ్ మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు, దావాజీగూడెం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన ఎన్.టీ.టి.ఎఫ్ కాలేజీ రోడ్డు లకు ఉదయం స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడలకు అదనంగా మరో రెండు పారిశ్రామిక వాడలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నారని వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే ఆర్థికంగా కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భావి తరాల భవిష్యత్తు బాగుండాలంటే పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామల ప్రజల కోరిక మేరకు మాత్రమే చెరువు పూడిక తీత పనులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామ ప్రజల అవసరాల కోసమే మట్టిని వినియోగించుకోవాలని షరతులు విధించినట్లు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తి అని, చెరువుల పూడిక తీత ద్వారా వచ్చిన మట్టి ఆ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఉపయోగించుకోవాలని సూచించారు. చెరువుల్లో తవ్వకాలు నిర్వహించేవారు ఒక మీటరు కంటే ఎక్కువ లోతు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని, లారీల ద్వారా మట్టిని తరలించేందుకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మట్టి మీద వ్యాపారం చేసేందుకు తాను రాజకీయాల్లోకి రాలేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సర్వతోముకాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మట్టి అక్రమ త్రవ్వకాల ఆరోపణలపై స్పందిస్తూ ఆధారాలు ఉంటే సమర్పించాలని తప్పకుండా కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, దొంతు చిన్నా, గూడపాటి తులసీమోహన్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, కాసర్నేని రంగబాబు, బిజెపి నాయకులు కుమారస్వామి, కానూరు శేషు మాధవి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఇసుక తవ్వకాలుగాని, అక్రమ రవాణా ఎక్కడ జరగకూడదు



(మొదటిపేజీ తరువాయి)

నైరుతి రుతుపవనాల కాలంలో నదుల నుంచి ఇసుక తవ్వకాలను జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధించిందన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల ఒకటో తేదీ నుండి వచ్చే అక్టోబర్ నెల15వ తేదీ వరకు జిల్లాలోని అన్ని నదుల్లో ఎక్కడ కూడా ఇసుక తవ్వకాలు జరగకుండా ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్ ఎస్ ఓ పి తయారు చేయాలన్నారు. జిల్లాలో అక్రమంగా ఇసుక తవ్వకాలు గాని రవాణా గాని జరగరాదని, ఇందులో ఏమాత్రం రాజీ పడరాదని స్పష్టం చేశారు. అన్ని నదుల వద్ద రాత్రిపూట గట్టిగా నిఘా ఉంచి పోలీసు గస్తీలు సజావుగా జరగాలని ఆదేశించారు.ఇసుక స్టాక్ యార్డుల వద్ద ఉంచిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. అన్ని నదులకు చేరుకునే రహదారి మార్గంలో కందకాలను తవ్వించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రతి నది వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పాయింట్ లాగు పుస్తకము ఉంచి తనిఖీ చేసే పోలీసు, తహసిల్దారు విదిగా సంతకం చేయాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిని జిల్లా కమిటీకి అందజేయాలన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తరచు తనిఖీలు చేపట్టాలన్నారు. 24/7 నిరంతరం పనిచేసేలా షిఫ్ట్ డ్యూటీలు షిఫ్టుల పద్ధతిలో సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. కృష్ణానది పరివాహ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఇసుక అక్రమంగా తవ్వకాలు జరపడం గాని, రవాణా చేయడం గాని చేయరాదని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం జిల్లా పంచాయతీ అధికారితో సమన్వయం చేసుకొని గ్రామాల్లో ముందుగా ప్రజలందరికీ తెలిసే విధంగా దండోరా వేయించాలన్నారు. గ్రామసభల తీర్మానాల ప్రతిని సంతకాలతో సహా విధిగా జిల్లా కమిటీకి అందజేయాలన్నారు. ఆ విధంగా నిర్వహించిన గ్రామసభల ఫోటోలను తేదీ సమయము ప్రదేశంతో సహా వివరాలను ఆర్డీవో సంబంధిత ఆర్డిఓ అందజేయాలన్నారు. జిల్లాలోని 7 స్టాక్ పాయింట్లు శ్రీకాకుళం,నార్త్ వల్లూరు, రొయ్యూరు, మద్దూరు, చోడవరం, పటమట లంక, రొయ్యూరు సెమీ మేకనైజ్డ్ స్టాక్ యార్డులలో ప్రస్తుతం 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అందుకు సంబంధించి అందుబాటులో ఉన్న ఇసుక నిల్వల వివరాలను విధిగా ఒక పలకముపై తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపిన, వాహనాల్లో అక్రమంగా ఇసుకను తరలించిన ఆ వాహనాలను స్వాధీనం చేసు కొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తించిన 7 స్టాక్ యార్డులలో నుంచి మాత్రమే ఆఫ్లైన్లో గాని ఆన్లైన్లో కానీ ఇసుకను ఎవరైనా తీసుకోవాలని స్పష్టం చేశారు. రవాణా చేస్తున్న ఇసుక సక్రమమై నదా కాదా అని రసీదులు పక్కాగా తనిఖీ చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి సత్యనారాయణ, గనుల శాఖ డిడి శ్రీనివాసకుమార్, భూగర్భ జల శాఖ డిడి విజయవర్ధన్ రావు,వాణిజ్య శాఖ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, నీటి పారుదల శాఖ ఈ ఈ రవికిరణ్, గనుల శాఖ ఏజి కొండారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు,ఆర్డీవో శ్రీనివాస్ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మాన్యువల్ కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహిస్తాం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎస్జీటీల మాన్యువల్ కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని, మాన్యువల్ కౌన్సిలింగ్ రాష్ట్ర పరిశీలకులు, అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న కౌన్సిలింగ్ ను ఆయన పర్యవేక్షించారు.కౌన్సిలింగ్ లో, పాయింట్స్ విషయంలో ఉపాధ్యాయులు ఎవరైనా, అవకతకలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే, ఉపేక్షించేది లేదని, తెలిపారు. భవిష్యత్తులో అట్టివారికి ఇంక్రిమెంట్లను కూడా కట్ చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అవకతవకలకు పాల్పడిన ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల కోరిక మేరకు ప్రభుత్వం మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నదని, ఉపాధ్యాయులు, సంఘాలు కూడా తమకు సహకరించాలన్నారు. ఇప్పటికే సీనియార్టీ లిస్టులను పొందుపరచడం జరిగిందని, ఉపాధ్యాయుల సీనియారిటీ ప్రకారం మాన్యు వల్ కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా తమకు పూర్తిగా సహకరించాలని, వారి దృష్టికి వచ్చిన విషయాలు, అవకతవకలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే తగిన చర్య



లు తీసుకుంటామన్నారు. మాన్యువల్ కౌన్సిలింగ్ ప్రారంభమైన రెండవ రోజు మొరాయించిన సర్వర్లు పురోగమించాయి. కౌన్సిలింగ్ ప్రక్రియ వేగవంతం అయ్యింది. బుధవారం 700 మంది ఎస్ జి టి లను కౌన్సిలింగ్ కు పిలవడం జరిగింది. సమయం చాలా విలువైనదని, విలువైన సమయాన్ని చర్చించడం ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని, వాదనలు పనికిరావని హితవు పలికారు.ఏసీలు పనిచేయకపోవడం వల్ల కౌన్సిలింగ్ హాల్లో ఉక్క పోతగా ఉందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 15 ఉపాధ్యాయ సంఘాల నుండి ఉపాధ్యాయ సంఘ నాయకులు, కృష్ణా ఎన్టీఆర్ జిల్లాల డీఈవోలు పివిజెరామారావు, యువిసుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపికపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 11, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన పీ4 కార్యక్రమం అమలుకు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపికపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎంపీడీవోలను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఎంపీడీవోలతో పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ భాగస్వామ్యం) విధానం అమల్లో ప్రగతితో పాటు జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు, పథకం అనుసంధానంతో చేపడుతున్న పనుల్లో పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల అమలుకు అధికారులు కృషిచేయాల న్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి జిల్లాలో 2025-26కుగాను 80 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 27.99 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని.. గ్రామం, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం రూ. 307 ఉపాధి హామీ శ్రామి కులకు లభించేలా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసం ధానంతో చేపడుతున్న పంట కుంటలు, ఉద్యాన పంటల సాగుపైనా సమీక్షిం చి, లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**ఉద్యాన పంటల దిశగా రైతులను ప్రోత్సహించండి:**

2025-26లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. యుద్ధప్రాతిపదికన రైతులను ప్రోత్సహించి, సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఉద్యాన పంటల సాగు వల్ల చిన్న రైతులు పేదరికం నుంచి బయటపడేందుకు వీలవుతుందని, అధిక ఆదాయం లభిస్తుందన్నారు. మునగాకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో పంట సాగుకు కూడా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.

**కంపోస్టు పిట్‌లతో బహుళ ప్రయోజనాలు:**

పారిశుధ్యం సమస్యకు చెక్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బహుళ ప్రయోజనాలున్న సేంద్రియ ఎరువుల గుంతల (కంపోస్టు పిట్) నిర్మాణ పనుల ప్రారంభానికి ఈ నెలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత మంజూరైన 16 వేల గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును మిద్దె తోటలకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము పాల్గొన్నారు.

## జోరుగా సముద్రపు నత్త మాంసం స్మగ్లింగ్...

(మొదటిపేజీ తరువాయి)



ఈ సముద్రపు నత్తలను స్థానికులే. చెన్నై లాంటి ఇతర ప్రాంతాలకు అక్రమగ వ్యాపా రం చేస్తున్నారు. రాత్రి వేళలో పడవల్లో గుంటూరు జిల్లా వైపు తరలిస్తున్నారని తీరప్రాంత వాసులు చెబుతున్నారు. అక్రమ వ్యాపారులు సిషల్ నత్తలను కిలో రూ. 150 ధరతో కొనుగోలు చేయడంతో తీర గ్రామాల వాసులు వీటి వేట పై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. నిత్యం 10 నుండి 15 క్వింటాళ్లు సిషల్ నత్తలను అక్రమంగా తరలిస్తున్నట్టు గ్రామస్తులు సమా చారం. వీటి మాంసం తో పాటు అందమైన ఆల్చిప్పలకు కూడా మంచి గిరాకీ ఉండడంతో రాత్రుళ్ళు వీటిని స్మగ్లింగ్ చేస్తున్నారు. ఉదయం 6 గంటలకు ఎంపిక చేసిన గ్రామస్తులను పడవల్లో సిషల్ నత్త వేటకు పంపిస్తారు సాయంత్రం వేళల్లో కొనుగోలు చేసి అక్రమార్కులు వాడిని రాత్రి వేళల్లో పడవల్లో గుంటూరు జిల్లాకి తరలిస్తున్నారు. రేంజ్ కార్యాలయం ని అవనిగడ్డకి తరలించడంతో నిఘా శూన్యం. నాగాయలంక కేంద్రంగా దశాబ్దాల తరబడి అటవీ శాఖ కార్యాలయం ఉండేది. అధికారులు సిబ్బంది విధులను ఇక్కడి నుండే నిర్వహించేవారు. కొన్నాళ్ల క్రితం అవనిగడ్డ కు తరలించారు. నాగాయలంక రేంజ్ స్థాయికి ఎదిగింది ఈ నేపథ్యంలో వచ్చి న అధికారులు తమ సౌకర్యాల కోసం ఇక్కడి వ్యవస్థను మొత్తం అటవీ ప్రాం తానికి ఏ మాత్రం సంబంధం లేని నియోజకవర్గం హెడ్ క్వార్టర్ అవని గడ్డకు తరలించారు. నాగాయలంక కృష్ణా నది ఒడ్డున లక్షలాది రూపాయల విలువైన అటవీశాఖ స్థలం భవనాలు గాలికి వదిలేసి వెళ్లిపోయారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సూపర్ ఫైన్ బియ్యం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొ న్నారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని చిలకలపూడి శ్రీ పాండురంగ స్వామి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సంయుక్త కలెక్టర్ సూపర్ ఫైన్ నాణ్యత గల 25 కిలోల సంచుల బియ్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ వెంకటేశ్వరరావుకు అందజేశారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో సూపర్ ఫైన్ రకం నాణ్యత గల బియ్యాన్ని ఈ జూన్ మాసం నుండి సరఫరా చేయాలని ఆదేశించిందన్నారు. ఆ ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 6,855 సంచుల బియ్యం, సంక్షేమ వసతి గృహాలకు 2,792 సంచుల బియ్యం ఇప్పటికే చేరవేశామన్నారు. ప్రతి సంచి పైన క్యూఆర్ కోడ్ తో పాటు సంబంధిత రైతు పేరు, పిపిసి కేంద్రము, బియ్యం రకము, రైస్ మిల్లు, స్టోరేజ్ గోదాము, ధ్రువీకరించిన సాంకేతిక వ్యక్తి పేరు, మొదటి ప్యాకింగ్ ఏజెన్సీ పేరు తదితర వివరాలు ముద్రించబడి ఉంటాయన్నారు. ఇందులో ఏమాత్రం అవకతవకలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ అయ్యేందుకు పారదర్శకంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సన్న బియ్యం సంబంధిత పాఠశాలలు, వసతి గృహాలు వద్దకే మొబైల్ యాప్ ద్వారా సంబంధిత ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, అధికృత ప్రతినిధులకు నేరుగా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశ్వరరావు,ఎంఈఓ గురు ప్రకాష్ తదితర తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పరు గులు పెడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ సెక్రెటరీ, ఏ. వి. రమణ అన్నారు. బుధవారం సిడింబి అగ్రహారంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్‌ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ పటిష్టత తదితర అంశాలపై చర్చించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై చంద్రబాబు విశ్లేషణ చేసుకుంటూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా మంత్రి నారా లోకేష్ ప్రతినిత్యం కార్యకర్తలతో మమేకమవుతూ కష్టపడే వారికి మంచి గుర్తింపు ఇచ్చేలా విశేష కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం పాటుపడుతున్న చంద్రబాబుకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రముఖ ఎన్నారై, గొర్రె పాటి శ్రీనివాస్ చంద్, కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ లు ఏవి రమణను ఘనంగా సత్కరించారు.

# మైలవరం అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం





**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర విజన్ -2047 మైలవరం నియోజకవర్గ డాక్యుమెంటేషన్ పై సమీక్షా సమావేశం**

**సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని చిన్ని**

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్ -2047 కి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. త్వరలో సీఎం చంద్రబాబుకి మైలవరం నియోజకవర్గ అభివృద్ధిపై డాక్యుమెంటేషన్ అందజేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ -2047 లో భాగంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి తయారైన డాక్యుమెంటేషన్ పై ఇబ్రహీంపట్నం మండలం గొల్లపూడి లోని శ్రీ సాయిదత్తా కళ్యాణ మండపంలో బుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పలు విభాగాల ప్రభుత్వాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో హార్టికల్చర్ ఎక్కడైనా వుందంటే అది మైలవరం నియోజకవర్గంలోనే అంటూ... రాబోయే నాలుగేళ్లలో రాజధాని ప్రాంతంలో మరెన్నో అభివృద్ధి పనులు జరుగుతాయని అందుకు తగ్గట్లుగా హార్టికల్చర్ లో సప్లై వుండే విధంగా చూడాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. భవానీపురం పవిత్ర సంగమం దగ్గర గత టిడిపి ప్రభుత్వ హయంలో జలహారతి కార్యక్రమం జరిగేది. ఆ సమయంలో చిరు వ్యాపారులు అక్కడ వ్యాపారం చేసుకునే పరిస్థితి వుండేదన్నారు. టూరిజం శాఖ వారు జలహారతి కార్యక్రమానికి మొదలుపెట్టే విధంగా చూడాలని.. ఆ కార్యక్రమం మొదలు అయితే అటు చిరు వ్యాపారులకు, ఇటు టూరిస్టుల సంఖ్య పెరగటానికి అవకాశం వుంటుందన్నారు. ఇటీవల కృష్ణ నదీ తీర ప్రాంతమైన చిన్నలంక చూడటం జరిగిందని, ఆ ప్రాంతం చాలా అందంగా వుంది..వరదలను తట్టుకునే విధంగా టూరిజం ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు కొండపల్లి ప్రాంతాన్ని కూడా మరింతగా అభివృద్ధిగా అభివృద్ధి చేస్తే అమరావతికి తీసిపోని విధంగా మైలవరం వుంటుందన్నారు.

త్వరలో కొండపల్లి రైల్వే స్టేషన్ కూడా శాటిలైట్ స్టేషన్ కింద అభివృద్ధి జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. అమరావతి రాజధానికి అతి సమీపంలో వున్న మైలవరం నియోజవర్గం విజయవాడతో పాటు అమరావతి రాజధానికి ముఖ ద్వారమని, మైలవరం నియోజకవర్గంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, టూరిజం, స్పోర్ట్స్ వంటి పలు విభాగాల అభివృద్ధికి అవకాశం వుందన్నారు. ఈ సమావేశంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల), సివిల్ సప్లై డి.ఎమ్.,విజన్ 2047 నోడల్ ఆఫీసర్ సతీష్, మైలవరం ఎమ్.డి.వో. విజన్ 2047 కో-ఆర్డినేటర్ అనురాధ లతోపాటు పలు విభాగాల ప్రభుత్వాధికారులు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు రోడ్డుపైన నిలువ ఉండకుండా అప్రమత్తంగా ఉన్న వీఎంసీ సిబ్బంది

**రాత్రివేళలైనా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారుల చర్యలు**




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసిన సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్, పర్యవేక్షణ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఫోన్లో మాట్లాడి వర్షం పడినప్పుడు ఎక్కడైతే రోడ్డుపైన నీటి నిల్వలు నిలుస్తాయో అక్కడ వెంటనే నిలవకుండా "మొన్సూన్ యాక్షన్ ప్లాన్" లో భాగంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం అధికారులు రోడ్డుపైన నిల్వ ఉండే ప్రదేశాలకు వాహనాలను పంపించి వెంటనే రోడ్డుపైన నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు వెంటనే ఫీల్డ్ సిబ్బందిని పంపించి నీళ్ళు నిల్వ ఉన్న ప్రదేశాలలో ప్రణాళిక బద్ధంగా వారు కేటాయించిన వాహనాలు అక్కడ చేరేటట్టు చూసుకొని అక్కడ ఉన్న నీటి నిల్వలను వెంటనే తొలగించారు. బుధవారం ఉదయం కూడా వర్షం పడుతున్నప్పటికీ కమిషనర్ అధికారులతో వైర్లెస్ సెట్ లో మాట్లాడి అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందిని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.

## మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, 11 జూన్ 2025న రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని మూడు నియోజకవర్గాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. సెంట్రల్, పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో రూ. 1,184 లక్షలకుపైగా విలువగల మొత్తం 33 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో భాను నగర్, మధురానగర్, దేవినగర్, వినాయకనగర్, గుణదల వంటి ప్రాంతాల్లో కొత్త నీటి సరఫరా పైపులు, పేవర్ రోడ్లు, హాట్‌మిక్స్ రోడ్లు, డ్రైనేజీలు, అలాగే ఎంప్లాయిస్ లేఅవుట్ ప్రాంతాల్లో రబ్బిష్ రోడ్ల నిర్మాణాలు. సుమారు రూ. 836 లక్షల విలువైన ఈ పనులు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచే దిశగా అనేక మార్గాల్లో ప్రయోజనాలు కలిగించనున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా మహేశ్వరావు పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సుమారు 73 లక్షల 52వ డివిజన్ ప్రాంతంలో పాత పైపుల మార్పులు, కొత్త హెచ్ డీపీఈ, జీఐ వాటర్ పైపులైన్లు, 43వ డివిజన్‌లో హెచ్ బీ కాలనీలో కళ్యాణ మండపం సమీపంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టబడ్డాయి. ఈ పనులకు మూడున్నర కోట్ల రూపాయల ఖర్చు మంజూరు అయ్యాయి. తూర్పు నియోజకవర్గంలో గద్దె రామ్మోహన్ శంకుస్థాపనలు జరిపిన పనుల్లో కృష్ణలంక, శ్రీనివాస నగర్, భరతీనగర్ వంటి ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, పార్కు ప్రాంతాల అభివృద్ధి, బిల్డింగ్ నిర్మాణం మొదలైనవి ఉన్నాయి. ఈ పనుల కోసం మొత్తం రూ. 248 లక్షల వ్యయం అంచనా వేశారు.

## జూన్ 13న శ్రీకొండలమ్మకు లక్ష మల్లెల పూజ



**గుడ్లవల్లేరు జూన్ 11 మేజర్ న్యూస్ :** మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో జూన్ 11 బుధవారం పౌర్ణమి సందర్భముగా చండీ హోమము జరిగింది. జూన్ 13న లక్ష మల్లెల పూజ కార్యక్రమము జరుగును. ఉదయం 6గం.లకు శ్రీ అమ్మవారికి అభిషేకము, 8గం.ల నుండి లక్ష మల్లెల పూజ జరుగును. ఈ కార్యక్రమమునకు భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి, అమ్మవారి కరుణా కటాక్షములకు పాత్రులు కావలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు కోరారు.

## కోమటి కమలమ్మ జన్మదిన వేడుకలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మైలవరం గ్రామంలో బుధవారం స్వర్గీయ కోమటి కమలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ కోమటి భాస్కరరావు యూత్ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాసేవకుడు కటారి ఉమామహేశ్వరరావు( ఉమా) ఆధ్వర్యంలో అప్పసాని సతీష్ కుమార్తె అప్పసాని లాస్య చేతుల మీదగా నిరుపేదలకు భోజన ప్యాకెట్లు అందించారు. అనంతరం కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఏడుకొండలు, గోగులమూడి సాంబిరెడ్డి, సుప్రియ కుమారి శ్రీనివాసరావు, సుధా పలువురు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లెపండుగ



**అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుంది**

**ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించింది**

**మునగచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డు ప్రారంభం**

**ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, జూన్ 11, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ గార్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టాం అన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారు" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి, అధికారులు, స్థానిక పార్టీ నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999